నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శనివారం 6 జనవరి 2024
SATURDAY, JANUARY 6, 2024
YADADRI BHUVANAGIRI
పేజీలు : 8
PAGES

# పట్టభద్రులకు పరీక్ష



మధ్య పేజీల్లో..

## మళ్లీ ఓటు నమోదు తప్పనిసరి

- కొత్తగా నమోదు చేయించుకుంటేనే ఓటు హక్కు
- చెల్లుబాటు కాని గత ఎన్నికల ఓటర్ల జాబితా
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మొదలైన ఓటర్ల నమోదు
- వచ్చే నెల 6వ తేదీ తుది గడువు

త్వరలో జరుగనున్న నల్లగొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక గ్రాడ్యుయేట్స్‌కు పరీక్షగానే మారింది. అర్హత కలిగిన పట్టభద్రులంతా ఉప ఎన్నికల్లో ఓటు వేయాలనుకుంటే తప్పనిసరిగా ఓటును కొత్తగా నమోదు చేయించుకోవాల్సిందే. పాత జాబితాలో తమ ఓటు ఉంది కాబట్టి ఓటు వేస్తామంటే కుదరదు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నిక జరిగిన ప్రతిసారి పట్టభద్రులంతా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందే. అందుకు గత నెల 30వ తేదీ నుంచి ఓటు నమోదు కార్యక్రమానికి ఎన్నికల సంఘం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వచ్చే నెల 6వ తేదీ వరకు తుది గడువు విధించింది. దాంతో అర్హులైన పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచిస్తున్నది.

*– నల్లగొండ ప్రతినిధి, జనవరి5(నమస్తే తెలంగాణ)*



## ఆన్‌లైన్ పక్రియ జాగ్రత్తగా చేపట్టాలి

ప్రజా పాలన దరఖాస్తుల నమోదులో సమస్యలు రావద్దు

కలెక్టర్ హనుమంతు కె.జెండగే

వివిధ శాఖల అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

5లో..

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

# కాళేశ్వరం జలాలతో నీలి విప్లవం

4లో..

## నిండుకుండలా నీటి వనరులు

- కేసీఆర్ సర్కార్ సాయంతో విరివిగా చేప పిల్లల పెంపకం
- సూర్యాపేట జిల్లాలో పెరిగిన మత్స్యకారుల ఆదాయం
- ఏడేండ్ల క్రితం రూ.15 కోట్లు.. ప్రస్తుతం రూ.114 కోట్లు

పదేండ్ల బీఆర్‌ఎస్ సర్కారు చేపట్టిన వివిధ కార్యక్రమాలతో కరువు నేలలో జల సిరులు పారుతున్నాయి. మిషన్ కాకతీయ ఫలితంగా చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రావడంతో బీడు భూములు సస్యశ్యామలంగా మారాయి. కులవృత్తులకు జీవం వచ్చింది. ఉచితంగా చేప పిల్లల పంపిణీతోపాటు అనేక పథకాలు అమలు చేయడంతో మత్స్యకారులకు చేతినిండా ఉపాధి దొరుకుతున్నది. నేడు ఏ చెరువుల్లో చూసినా చేపలే కనిపిస్తున్నాయి. చేపల మత్స్య సంపద గణనీయంగా పెరుగడంతో ఇతర ప్రాంతాలకూ సరఫరా చేస్తున్నారు. ఏడేండ్ల క్రితం సూర్యాపేట జిల్లాలోని పది మండలాల మత్స్యకారుల ఆదాయం ఏటా రూ.15 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.114 కోట్లకు చేరింది.

*– సూర్యాపేట, జనవరి 5 (నమస్తే తెలంగాణ)*



ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధి అర్వపల్లి మండలం బొల్లంపల్లి గ్రామంలోని ఒట్టెకుంట చెరువులో శుక్రవారం పట్టిన చేపలు

# మునుగోడు అభివృద్ధికి సహకరిస్తాం

కక్షపూరిత రాజకీయాలు చేస్తే సహించం

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సిద్ధం కావాలి

వ్యక్తిగత పాలసీలు ప్రజల మీద రుద్దొద్దు

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

6లో..



మర్రిగూడలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిత్రంలో బీఆర్‌ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి తదితరులు

# సూర్యాపేట మున్సిపాలిటీకి ఓడీఎఫ్++

## పారిశుధ్యం, పబ్లిక్ కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్వహణలో గుర్తింపు

బొడ్రాయిబజార్, జనవరి 5 : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఓడీఎఫ్++గా గుర్తింపును సొంతం చేసుకుందని మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణాల్లో పారిశుధ్యం, పబ్లిక్ కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్వహణలో భాగంగా ప్రాధాన్యం లభించిందని పేర్కొన్నారు. గత అక్టోబర్ నెలలో కేంద్రం నుంచి వచ్చిన బృందం సూర్యాపేట మున్సిపాలిటీలో బహిరంగ మల మూత్ర విసర్జనకు తీసుకుంటున్న చర్యలు, మరుగుదొడ్ల నిర్వహణ, పరిశుభ్రతను గుర్తించి ఓడీఎఫ్++గుర్తింపును ఇచ్చినట్లు తెలిపారు. ఓడీఎఫ్++ గుర్తింపు దక్కడం గర్వంగా ఉందని, అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు చెప్పారు.




సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం

# ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి గుర్తింపు కార్డు తప్పనిసరి

ఆధార్‌పై తెలంగాణ ప్రాంతం చిరునామాలో ఆంధ్రప్రదేశ్ అని ఉన్నా నో ప్రాబ్లెమ్

ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

రామగిరి, జనవరి 5 : మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి అని ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరుతో ముద్రించిన తెలంగాణ ప్రాంత చిరునామా కలిగిన ఆధార్‌కార్డుతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ప్రభుత్వ రంగ సంస్థల కార్డులు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపు కార్డులు చూపించి పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను తప్పకుండా పాటించాలని సూచించారు.